B

# ఇట్టి ముద్దులాడి

ఆనంద భైరవి

(8+8)

ప. ఇట్టి ముద్దులాడి బాలుడేడ వాడు వాని } 2
పట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే
వాని పట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే

(8+4)

చ. గామిడై పారితెంచి కాగెడి వెన్నెలలోన } 2
చేమ పూవు కడియాల చేయి పెట్టి

చీమ కుట్టెనని తన చెక్కిలు కన్నీరు జార } 2
వేమరు వాపోవువాని వెడ్డు పెట్టరే

|| ఇటి ముద్దులాడి బాలుడేడ వాడు వాని
పట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే
వాని పట్టి తెచ్చి పొట్టనిండ పాలు వోయరే ||

Scanned with CamScanner

classmate
Date ____
Page ____

(8+4)

చ. ముచ్చువలె వచ్చి తన ముంగ మురువుల చేయి
తచ్చెడి పెరుగులోన తగబెట్టి } 2

నొచ్చెనని చేయిదీసి నోరనెల్ల జొల్లుగార
వొచ్చెలి వాపోవువాని నూరడించరే } 2

|| ఇట్టి ముద్దులాడే బాలుడేడ వాడు వాని
పట్టి తెచ్చి పొట్ట నిండ పాలు వోయరే
వాని పట్టి తెచ్చి పొట్ట నిండ పాలు వోయరే ||

(8+4)

చ. ఎప్పుడు వచ్చెనో మా యిల్లు చొచ్చి పెట్టెలోని
చెప్పరాని వుంగరాల చేయిపెట్టి } 2

అప్పడైన వేంకటాద్రి అసవాలకుడు గాన
తప్పకుండ బెట్టె వాని తలకెత్తరే } 2

|| ఇట్టి ముద్దులాడే బాలుడేడ వాడు వాని
పట్టి తెచ్చి పొట్ట నిండ పాలు వోయరే
వాని పట్టి తెచ్చి పొట్ట నిండ పాలు వోయరే ||